తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

పేజీలు : 08 | ఆదివారం

23 ఫిబ్రవరి 2025

Follow :




# అంజిరెడ్డి వ్యవహారంపై

## కార్పొరేట్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ తరహాలో సొంత టీమ్‌తో ప్రచారం

# క్యాడర్ నారాజ్..!!

- సోషల్ మీడియాతో హంగామా తప్ప క్షేత్రస్థాయికి చేరని బీజేపీ ప్రచారం
- తమ ప్రాధాన్యం ఇవ్వడం లేదని కార్యకర్తల్లో ఆగ్రహావేశాలు
- కమలం పార్టీ అభ్యర్థికి పొంచివున్న రెబెల్ ముప్పు
- ప్రస్తుత పరిస్థితి గెలుపోటముల మీద ప్రభావం పడే అవకాశం..!!

8లో...





మెదక్ -నిజామాబాద్ -ఆదిలాబాద్ -కరీంనగర్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో బిజెపీ పార్టీ సెల్ఫ్ గోల్ చేసుకోబోతున్నదా? విజయం సాధిస్తామనే అతి విశ్వాసంతో సొంత క్యాడర్ నే లైట్ తీసుకుంటున్నారా? సొంత పార్టీ కార్యకర్తలనే పట్టించుకోకపోవడం వల్ల ప్రతికూల ఫలితాలు రాబోతున్నాయా? బిజెపీ క్యాడర్ అసంతృప్తికి గ్రాడ్యుయేట్స్ బిజెపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి వ్యవహారశైలీ ఓ కారణమా..? అంటే అవుననే సమాధానాలే వినవస్తున్నాయి. అసలు అభ్యర్థి అంజిరెడ్డిపై సొంత క్యాడర్ గుర్రుగా ఎందుకు ఉన్నారనే విషయం ఎవరికీ పట్టడం లేదనే గుసగుసలు వస్తున్నాయి. ఇంతకీ బిజెపీ పార్టీకి అభ్యర్థి అంజిరెడ్డి రూపంలో వచ్చిన తలనొప్పులేంటీ..?

చాడ వేణుగోపాల్ రెడ్డి (జనంసాక్షి ప్రత్యేక ప్రతినిధి)

---

## ఆటోమేటిక్ ఈ ఎలక్ట్రికల్

# వెహికల్ తయారీలో ఇంజనీర్ల పాత్ర కీలకం



- ఈ ఎలక్ట్రికల్ అన్వెహికల్స్ రంగాలలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు
- మారుతి సుజుకి సిటిఓ సివి రామన్
- బివిఆర్ఐటిలో ఈ బాహా సే ఇండియా మూడవరోజు స్టాటిక్ అండ్ డైనమిక్ ఈవెంట్స్

వార్త మెయిన్‌లో..

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలి

## పరీక్షల ఫలితాల్లో ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 22 (జనం సాక్షి):** మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని హవేలీ ఘన్పూర్ మండలం కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, సరుకుల నిల్వ రిజిస్టర్లును, అకౌంట్ రిజిస్టర్లను పరిశీలించి, ఎప్పటికప్పుడు సక్రమంగా రిజిస్టర్ లను నిర్వహించాలని, ప్రతి రోజూ సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే సరుకుల నిల్వ గదిని పర్యవేక్షించి, కూరగాయలు, ఆకుకూరలు, బియ్యం బస్తాలను, గుడ్ల నాణ్యతను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదే విధంగా వంట గదిని పరిశీలించి, పరిశుభ్రతా చర్యలను అనుసరించాలని, వండే విధానంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతిరోజూ మెనూ ప్రకారం వంట చేయాలని, పోషకాలతో కూడిన





శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. అనంతరం 9 వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. వారికి అందించే భోజనం, తదితర సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వెనుక పడి ఉన్న ఏదేని సబ్జెక్టులపై ఎక్కువ శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశపరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## విద్యార్థులు సమయపాలన పాటిస్తూ సకాలంలో పరీక్షకు హాజరు కావాలి

## ఊట్కూర్ మండల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. మంజుల

**మక్తల్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** విద్యార్థుల జీవితాల్లో చక్కటి విద్యాభ్యాసాన్ని పెంపొందించే కోణాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గురుకుల పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5,6,7,8,9 తరగతులకు సంబంధించిన ప్రవేశాలకై దరఖాస్తు చేసుకున్నా విద్యార్థినీలకు ఆదివారం నిర్వహించే ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఊట్కూర్ మండల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.మంజుల తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ ఆదివారం రోజు ఉట్కూర్ మండల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు సంబంధించిన 5,6,7,8,9 తరగతుల విద్యార్థినిలకు నిర్వహించే ప్రవేశపరీక్ష మక్తల్ పట్టణంలోని నారాయణపేటకు వెళ్లే క్రాస్ రోడ్‌లో గల హెచ్డిఎఫ్సి బ్యాంక్ పక్కనే ఉన్నటువంటి గురుకుల పాఠశాలలో నిర్వ హించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పరీక్షకు సంబంధించి విద్యార్థినీలు ఉ దయము 9:30 గంటలకల్లా పరీక్షా కేంద్రానికి చేరుకో వాలని సూచించారు. ఉద యం 11 గంటల నుండి 1-00 గంట వరకు పరీక్షను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థినిలు హాల్ టికెట్, ఆధార్ కార్డు తో పాటు పరీక్ష రాసేందుకై బ్లాకు లేదా బ్లూబాల్ పాయింట్ పెన్నును, ప్యాడును వెంట తీసుకొని రావాల్సిందిగా ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా తెలియజేశారు. పరీక్షా కేంద్రంలో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబడవు అని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ విద్యార్థినీలను పరీక్షా సమయాని కంటే ముందే పరీక్ష కేంద్రానికి తీసుకువచ్చి విద్యార్థులు చక్కగా పరీక్షలు రాసేందుకై ప్రోత్సహించి సహకరించగలరని ప్రిన్సిపాల్ ఏ మంజుల విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.



## బేటిబచావో, బేటిపడావోపై అవగాహన



**కృష్ణ, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పై జెండర్ స్పెషలిస్టులు కృష్ణ మండలం కున్సీ గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఆడపిల్లలకు చదువు అందించాల్సిన ఆవశ్యకత, బాల్య వివాహాలను అరికట్టాల్సిన పరిస్థితి, తల్లిదండ్రుల బాధ్యత, టోల్ ఫ్రీ నంబర్‌లపై జెండర్ స్పెషలిస్టులు నరసింహరాజు, అనిత విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల గణాంకాలలో నారాయణపేట జిల్లా దేశంలో ప్రథమ స్థానం నిలిచి ఉండడం చాలా దురదృష్టకరమని అందరు సమిష్టి కృషితో అవగాహన కల్పిస్తే బాల్య వివాలను అరికట్టవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సంతోషి , స్పెషల్ ఆఫీసర్ అరుణ, పంచాయతీ సెక్రెటరీ స్వామినాథ్,ప్రాథమిక పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయ శివరాజ్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతుల కళ్యాణం కోసం విరాళం

### మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్.

**కల్వకుర్తి ఫిబ్రవరి 22(జనంసాక్షి):** కల్వకుర్తి పట్టణంలోని భీమలింగేశ్వర స్వామి కళ్యాణానికి రావలసిందిగా మిషన్ భగీరథ మాజీ వైస్‌చైర్మన్ ,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌ని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు .కల్వకుర్తి శివాలయం శివపార్వతుల కల్యాణం కోసం 1,16,000 ఒక లక్ష పదహారు వేల రూపాయలను ఉప్పల వెంకటేష్ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ ఆలయ కమిటీ సభ్యులు యం.రాజు, మాసుల రాజు, రమేష్ యాదవ్, చింతమోనీ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# మలబార్ గోల్డ్ సహాయాన్ని విద్యార్థులు మరచిపోవద్దు

- విద్యార్థులు వందశాతం రిజల్ట్స్ సాధించాలి
- పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్‌మెంబర్ కాంగ్రెస్‌పార్టీ అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీసింగ్
- కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, ప్రిన్సిపాల్ రామిరెడ్డి

**కల్వకుర్తి ఫిబ్రవరి 22(జనంసాక్షి):** కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మలబార్ గోల్డ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 173 మంది విద్యార్థులకు 13 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.ప్రిన్సిపాల్ రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు స్టేట్ మెంబర్ బాలాజీ సింగ్ కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మలబార్ గోల్డ్ ట్రస్ట్ కొండాపూర్ బ్రాంచ్ హెడ్ బిలాన్ , అజీత్ హాజరయ్యారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న గల్స్ స్టూడెంట్స్ కు గత 4 ఏండ్లగా 36 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటుగా ఈసంవత్సరంలో మలబారు గోల్డ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 173 మంది విద్యార్థులకు 13 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడాన్ని బాలాజీ సింగ్ ఆనంద్‌కుమార్ అభినందనలు వ్యక్తం చేశారు .విద్యార్థులు గురువులు చెప్పింది శ్రద్ధగా విని కష్టపడి చక్కగా చదివి వందశాతం పాస్ కావాలని వారు పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ లెక్చరర్ సదానందం గౌడు మరియు అధ్యాపకులు టీం వర్కుతో విధులు నిర్వహిస్తు విద్యార్థులకు స్టడీఅవర్, చక్కటి యూనిఫామ్, ఐడికార్డు అందించి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అభినందించారు.




విద్యార్థుల దేశభక్తి, జానపదుల సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆలరించాయి. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, గోపాల్ రావు , శేఖర్ , సుధాకర్ కల్వకుర్తి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేణు సార్ అధ్యాపకులు సదానందం గౌడ్, రమకాంత్ , పరశురాం, మల్లేష్ బాల్ రాజ్ , భీమేశ్ , శ్రీనివాస్,జుబేర్ మహబూబ్ అలీ, బిల్కిస్ ఫాతిమా, మల్లికార్జున్, లక్ష్మీ కాంత్ సాగర్ , లక్ష్మయ్య , నర్సింహులు, హైమద్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబానికి కర్రోళ్ళ స్వప్నభాస్కర్ ఆర్థికసాయం



**గోపాల్‌పేట్ ఫిబ్రవరి 22(జనంసాక్షి):** గోపాల్‌పేట్ మండల కేంద్రంలోని ఎర్రగట్టు తండాకు చెందిన మన్యంనాయక్ తండ్రి భీమ్లనాయక్ (80) అనారోగ్యం కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు గుండ్రాత్రి రాజేష్‌గౌడ్, కర్రోళ్ళ స్వప్నభాస్కర్‌కి తెలుపగా, వారు వెంటనే స్పంది ంచి బాధితుడి కొడుకు మాన్యంనాయక్‌కు 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మన్యం నాయక్, కర్రోళ్ళ భాస్కర్, గాజుల కోదండం తండా నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తగిలి యువకునికి గాయలు



**గోపాల్‌పేట్ ఫిబ్రవరి 22(జనంసాక్షి):** గోపాల్‌పేట్ మండల కేంద్రానికి చెందిన దాసరి పాండు (26) గ్రామంలో కరెంట్ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ కొట్టి గాయాలయ్యాయి. బాధితున్ని మెరుగైన చికిత్స కోసం మహబూబ్ నగర్ లోని ఎస్ వి ఎస్ హాస్పిటల్ తరలించారు చికిత్స పొందుతున్న పాండును కర్రోళ్ళ స్వప్న భాస్కర్ పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు వారి వైద్య ఖర్చుల నిమిత్తం వారికి 5000 వేళ రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. వారి కుటుంభానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేష్ గౌడ్ చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



**మల్దకల్ ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** మండల పరిధిలోని మద్దెలబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పదవతరగతి విద్యార్థులకు కవి రచయిత అవనిశ్రీ పరీక్ష సామాగ్రిని అందజేశారు.పదవ తరగతి విద్యార్థులు మంచి విజయంసాధించాలని రేపటి భవిష్యత్తును నిర్ణయించే అవకాశం ఈనాటి విద్యార్థుల చేతుల్లో ఉంటుందని అవనిశ్రీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక, ఉపాధ్యాయులు గోవింద్, మునెప్ప ,ఈరన్న, వెంకటేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై విద్యార్థులకు పోటీలు

**నారాయణపేటజిల్లా,బ్యూరో(జనంసాక్షి):** మహిళా శిశువికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లాస్థాయి వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీలు ప్రభుత్వ బాలికలఉన్నతపాఠశాల, నారాయణపేటలో నిర్వహించడం జరిగింది.డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడానికి విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని లక్ష్యంతో విద్యార్థులకు అవగాహన కల్పించుటలో భాగంగా జిల్లా స్థాయిలో పదవతరగతి విద్యార్థులు, జూనియర్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. వ్యాసరచనలో భాగంగా మత్తు పదార్థాలు వ్యసనం, వాటి దుష్ఫలితాలు,చిత్రలేఖనంలో భాగంగా మత్తుపదార్థాల వల్ల కలిగే పరిణామాలపై పోటీలు నిర్వహించారు,ఈ సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఉద్దేశ్యం జిల్లాను రాష్ట్రస్థాయిలో డ్రగ్స్ రహిత జాబితాలో మొదటి స్థానంలో ఉంచడానికి ప్రతి పాఠశాల, కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వాటి వల్ల ఎదుర్కొనే సమస్యలను అవగాహన కల్పిస్తున్నామని అవగాహన వల్ల యువతకు మంచి మార్గాల అన్వేషణ జరుగుతుందని నషాముక్త్ భారత అభియాన్ వాలంటీర్లు లక్ష్మీకాంత్, కుమారి సంధ్య ,అన్నారు. ఈకార్యక్రమంలో వయోవృద్ధుల ట్రాన్స్ జెండర్‌శాఖ ఎఫ్ఆర్ఓ సాయి, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సింగ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బిజెపి జిల్లాఅధ్యక్షుడిని సన్మానించిన దళిత మోర్చా నాయకులు



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ నారాయణపేట జిల్లా నూతన అధ్యక్షుడు సత్య యాదవ్ ను భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా నాయకులు శనివారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ విజయ్ కుమార్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బి కృష్ణ, సీనియర్ నాయకులు ఆశప్ప,భీమ్రాజ్ ,లక్ష్మణ్, ధనరాజ్,ఎస్సీ మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదారం పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**ఊరుకొండ ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** మండలంలోని మాదారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా ప్రధాన ఉపాధ్యాయురాలిగా ఎం అక్షర ,విద్యాశాఖ మంత్రిగా సి.ఇందు, కలెక్టర్ గా ఎం. దీక్షిత , డి ఈ ఓ గా వి.కావ్య ఎస్.సిరి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం బి.శివకుమార్, కృష్ణయ్య మాధవరావు, కృష్ణ, శ్యామలయ్య, ఎం.చంద్రశేఖర్, అప్సారావ్ ,సాజిద్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న మాజీ ఎంపీపీ కొక్కుల కీర్తిసురేష్



**కోహెడ ఫిబ్రవరి 22( జనంసాక్షి):** మండలంలోని బస్వాపూర్ గ్రామంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రిన్సిపాల్ శాలిని ఆధ్వర్యంలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోహెడ మండల్ మాజీ ఎంపీపీ కొక్కుల కీర్తిసురేష్ పాల్గొని ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల వంటలు, స్వీట్స్ వారు స్వయంగా తయారు చేసి వాటిని ప్రదర్శించి విక్రయించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఏ పని చేయాలనుకున్నా, ఏ పని చేస్తున్నవారినైనా, ఎప్పుడూ కూడా తక్కువ చేసి చూడకూడదని, అలాగే ఎంతో శ్రమతో, నైపుణ్యంతో పండించి తయారు చేసే ఆహారాన్ని ఎప్పుడు కూడా వృధా చేయకూడదని, అన్ని ఆహార పదార్థాలను స్వయంగా తయారు చేసుకోవడం ద్వారా పోషక విలువలను నాణ్యతను కోల్పోకుండా ఉంటాయని, అలాగే వ్యాపారం చేసే విధానం అందులో లాభనష్టాలను గురించి తెలియజేయడమే ఈ ఫుడ్ ఫెస్టివల్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ సందర్భంగా నేటి సమాజంలో అధిక లాభాలు ఆశించి, తినే ఆహారాన్ని కల్తీ చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడటం మహా పాపమని గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులు స్వయంగా చేసిన వంటలు బాగున్నాయని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటిపాముల శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ కొక్కుల రమేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖఅధ్యక్షులు తాటిపాముల ప్రవీణ్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి ఎఫ్ఎల్ఎన్ ప్రతిభఉత్సవాలు విజయవంతం




**మల్దకల్ ఫిబ్రవరి21(జనంసాక్షి):** మండలంలోని ప్రాథమిక విద్యాస్థాయిలో మండల ఎఫ్ఎల్ఎన్ ప్రతిభ ఉత్సవాలు అట్టహాసంగా జడ్.పి.హెచ్ .ఎస్ పాఠశాలలో శుక్రవారం మండల విద్యాధికారి జి సురేష్ అధ్యక్షతన,మండల నోడల్ అధికారి వి నరేష్ ఆధ్వర్యంలోసీఎన్ఓ రాజేశ్వర్ రెడ్డి,కాంప్లెక్స్ సెక్రటరీ వెంకటయ్య నిర్వహణలో విజయవంతంగా ముగిసింది. అమరవాయి కాంపెక్స్ మల్దకల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ స్థాయిలో ఎన్నికైన 3,4,5 వ తరగతి విద్యార్థులు కథలు చెప్పడం, చదవడం, రాయడం, పదకోశ పోటీలు,నాటకాలు, గణితపోటీలలో పాల్గొన్నారు .మండల స్థాయి విజేతలు3వ తరగతి నుండి మొదటి బహుమతి –గాయత్రి (ఎల్కూర్) రెండవ బహుమతి అజయ్(పవనంపల్లి),4వతరగతి నుండి మొదటి బహుమతి మీనాక్షి (మద్దెలబండ) రెండవబహుమతి భవ్య(పెద్దపల్లి), 5వ తరగతి నుండి మొదటి బహుమతి హర్షవర్ధన్ (విఠలా పూర్) రెండవ బహుమతి సుచిత్ర (పాలవాయి) పొందారు.చిత్రలేఖనంలో మొదటి బహుమతి అజయ్(మేకలసోంపల్లి) రెండవ బహుమతి ప్రభుకిరణ్ (ఎల్కూరు),గణిత క్విజ్‌లో మొదటి బహుమతి నీలిపల్లి పాఠశాల మరియు రెండవ బహుమతి విఠలాపూర్ పాఠశాల విద్యార్థులు పొందారు.మొదటి స్థానంలో నిలబడిన అమరవాయి పాఠశాల విద్యార్థులు,రెండవస్థానంలో కుర్తి రావులచెరువు విద్యార్థులు ప్రత్యేక అభినందనలను సభాపెద్దలతో పొందడం జరిగింది .ఈన్యాయ నిర్ణయితలుగా జిల్లాడిఆర్పి అంజి, మండలఆర్పిలు సీతంనాయుడు,నాగరాజు, మండలఉపాధ్యాయులుశాంతన్న,హరిప్రియ,కృష్ణ ,శంకర్,పద్మ,కిషోర్,సీఆర్పీలు పరమన్న పద్మమ్మ ,పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహించారు.

## విజయవంతమైన కంటి వైద్యశిబిరం



**మల్దకల్ ఫిబ్రవరి 22(జనంసాక్షి):** మండల కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది.గద్వాల శుభకర హాస్పిటల్ వారిచే నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి డాక్టర్ రవికుమార్, డాక్టర్ లావణ్య కంటి రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా వందమంది కంటి రోగులను పరీక్షించి మందులు అందజేశారు.అంతకుముందు శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు వారికి స్వామివారి శేషవస్త్రం,చరిత్ర పుస్తకాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టిశంకర్, బాబురావు, మధుసూదన్‌రెడ్డి,చంద్రశేఖరరావు ,పద్మారెడ్డి,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు, వ్యవస్థాపక అధ్యక్షులు మనసానినాగరాజు, తాటికుంటవెంకటేష్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**నిజాంపేట ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన నిజాంపేట్ మండలంలోని బాచుపల్లి రహదారిపై చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే బాచేపల్లి గ్రామానికి చెందిన రెడ్డి మల్లేష్ అనే వ్యక్తి నిజాంపేట గ్రామంలో రోజువారిగా మేస్త్రి దగ్గర కూలి పని చేస్తుంటారు. రోజు మాదిరిగానే పనులు ముగించుకొని సాయంత్రం తన బైక్ నెంబర్ టీఎస్ 15 ఎఫ్ఎన్ 2391 బైక్‌పై నిజాంపేట నుండి బాచేపల్లి వెళుతున్న క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొన్నది. బైక్‌పై ప్రయాణిస్తున్న రెడ్డి మల్లేష్ రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు నారాయణఖేడ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.



# కరువు సమయంలో అంబలి కేంద్రాల ఏర్పాటు అభినందనీయం



**వీపనగండ్ల, ఫిబ్రవరి 23 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సిపిఎం గ్రామ కమిటీ శాఖ కార్యదర్శి నక్క ఈశ్వర్ ఆధ్వర్యంలో కామ్రేడ్ నరసింహ 34 వ వర్ధంతి సందర్భంగా నరసింహ చిత్రపటానికి పూల దండ వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి మండల సిపిఎం పార్టీ కార్యదర్శి డి.బాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1991 సంవత్సరం ఫిబ్రవరి 22 వ తేదీన నరహంతక నక్సలైట్ల చేతిలో బాంబు దాడికి గురై చనిపోవడం జరిగిందని గుర్తు చేశారు. ఎస్ఎఫ్ఐ సంఘంలో విద్యార్థి దశ నుండి వసతి గృహాల విద్యార్థి సమస్యల పైన, పాఠశాల నిర్వహణలో లోపాలను ఎత్తిచూపుతూ విద్యార్థులకు న్యాయం జరిగేటట్టుగ ఉద్యమం చేసిన వ్యక్తి అని అన్నారు.కరువు సమయంలో గ్రామ వృద్ధులకు, గ్రామ ప్రజలకు అండగా ఉంటూ అంబలి కేంద్రాలను నిర్వహించిన గొప్ప వ్యక్తి కామ్రేడ్ నరసింహ అన్నారు. విద్యార్థి దశలో ఎ.బి.వి.పి విద్యార్థి సంఘం యొక్క అరాచకాలను ఎదుర్కొని పెబ్బేరు కళాశాలలో జరిగిన ఎన్నికలలో ఎస్ఎఫ్ఐ జెండా ఎగరేసిన నాయకుడు నరసింహ అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాట ఉద్యమంలో ముందుండి పోరాడి పేదలకు భూమి పంచిన వ్యక్తి అని అన్నారు.తాను నమ్మిన ఆశయ సాధన కోసం పనిచేస్తున్న సమయంలో అక్రమంగా అన్యాయంగా చంపి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు.కామ్రేడ్ నరసింహ భౌతికంగా మా మధ్యన లేకపోయినా కామ్రేడ్ నరసింహ ఆశయాలను కొనసాగించి పేదలకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో కేంద్రంలో అధికారం ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని అన్నారు.వివిధ ప్రజాసంఘాల, రాజకీయ పార్టీల నాయకులను కలుపుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా ప్రజలు పాల్గొన్నారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సి.హెచ్.వెంకటయ్య, నల్ల పోతుల బాలస్వామి,ఆశన్న, వెంకటేశ్వర్ గౌడ్, రాముడు, రామన్ గౌడ్, రామకృష్ణ, నవీన్, గ్రామ ఇతర పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి, భరత్ రెడ్డి, రామకృష్ణ, శ్రీను, మిద్దె వెంకటయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# బీరం లక్ష్మారెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రులు



**వనపర్తి,ఫిబ్రవరి22(జనంసాక్షి):** గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్‌రెడ్డి తండ్రి లక్ష్మా రెడ్డిని మాజీమంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ శనివారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వృద్ధాప్యం మీద పడిన దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు లక్ష్మారెడ్డిని పరామర్శించిన వారిలో బీఆర్ ఎస్ రాష్ట నాయకులు అభిలాష్‌రావు ,మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, పెంట్లవెల్లి మండల అధ్యక్షులువెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్‌సీనియర్ నాయకులు రాజేష్,సురేందర్ గౌడ్ ఉన్నారు.

# ఘనంగా భౌతిక శాస్త్ర బోధనోపాకరణాల మేళా

**మల్దకల్ ఫిబ్రవరి 22(జనంసాక్షి):** సృజనాత్మక ఆలోచనలకు పరిపూర్ణ రూపం సైన్స్ బోధనోపకరణ మేళాలు అని మండల నోడల్ అధికారి నరేష్ అన్నారు. శనివారం అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల కాంప్లెక్స్ స్థాయిలో మల్దకల్,గద్వాల మండలాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు బోధనోపకరణాల మేళాలో వారి ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. పాఠశాలల నుండి విచ్చేసిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు 50 ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు మహేష్, నరసింహస్వామి,మండల విద్యాధికారి రవీంద్ర బాబు, మహేష్,విష్ణులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మొదటి అయిదు ఉత్తమ స్థానాలలో నిలిచిన వారికి కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ ,మల్దకల్ ఎంఈఓ సురేష్, ధరూర్ మండల విద్యాధికారి రవీంద్రబాబు,జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ ఎస్తేర్ రాణి,జిల్లా సైన్స్ అధికారి భాస్కర్ పాపన్న,న్యాయ నిర్ణేతలు ప్రశంసా పత్రాలను జ్ఞాపికలను అందజేశారు.



# ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి

## ప్రత్యేక ఆకర్షణగా ఆలయానికి ముఖద్వారం నిర్మాణం చేయాలని విజ్ఞప్తి

**మక్తల్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి భక్త బృందం ఆలయ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పడమటి ఆంజనేయ స్వామి ఆలయాన్ని అత్యంత పవిత్రంగా హనుమంతుడిని ఇలవేల్పుగా భావిస్తారని తెలిపారు. కేవలం మఖ్తల్ మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలలో సైతం స్వామి వారికి భక్తులు ఉన్నారన్న విషయం విదితమే. జాతీయ రహదారి పక్కగా ఉన్న దేవాలయం, ఆలయ ప్రాంగణంలో ఉన్న ఎత్తైన హనుమంతుడి విగ్రహం ఆరహదారి గుండా ప్రయాణించే ఎందరో ప్రయాణికులకు, భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని అన్నారు. ఇటీవల ఆలయ పరిసరాల్లో జరుగుతున్న స్వల్ప నిర్మాణాలు, వీధి వ్యాపార కేంద్రాల వలన, ప్రత్యేక సందర్భాలలో వేసే బ్యానర్ల వలన ఆలయ ఆవరణ పూర్తిగా మూసివేయబడి భక్తుల దర్శనానికి బాగా ఇబ్బంది కలుగుతుందని అన్నారు. కావునా వాటిని తొలగించి పరిమిత సంఖ్యలో పరిమిత స్థలములోనే క్రవిక్రయ కేంద్రాల నిర్వహణ జరిగేలా చూడాలని కోరారు. సంగంబండ రోడ్డుకు వెళ్ళే మార్గములో లేదా ఆలయ ప్రాంగణంలో శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయము అనే ముఖద్వారము లేదా బోర్డు సూచిక ను ఏర్పాటు చేయాలనీ మఖ్తల్ వాసులందరి తరపున కోరుతున్నామని తెలిపారు. ఆలయ ఆవరణలో ప్రస్తుతం అన్య మతస్తుల పూజా సామాగ్రి, పూల దుకాణాల నిర్వహణ జరగడం కూడా భక్తుల మనోభావాలకు భంగం కలిగించేలా ఉన్నది. వాటిపై కూడా చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. శనివారం, అమావాస్య, పౌర్ణిమ వంటి ప్రత్యేక దినాల్లో ఆలయ సందర్శన చేసే భక్తుల సంఖ్య ఎక్కువ. ఆ సందర్భంలో వాహన పార్కింగ్ సమస్య వలన కూడా చాలమంది కుటుంబాలతో వచ్చే భక్తులు చిన్నారులు, సీనియర్ సిటిజన్స్ చాల సమస్యలు ఎదుర్కొంటున్నారని



తెలిపారు. వర్షాకాలంలో వచ్చే మురుగు నీటి సమస్య కూడా తీవ్ర ఇబ్బందిని కలుగచేస్తున్నదని ఆవిషయమై ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కార దిశగా ప్రయత్నం చేయాలని కోరుతు న్నాము. వీలైనంత త్వరగాపై సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని ఆలయ ప్రతిష్టను పవిత్రతను కాపాడి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్ని కృష్ణమూర్తి, మహేష్ సాగర్,మంజునాథ్,భీమేష్, వంశీ, నాని, నరసింహ భక్తులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బిసి టన్నల్‌లో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలి

- గల్లంతైన ఎనిమిది మంది కార్మికులను కాపాడాలి
- సిపిఎంజిల్లా కార్యదర్శి వర్దంపర్వతాలు

**అచ్చంపేట ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** ఎస్ఎల్‌బిసి దోమల పెంట టన్నెల్ దగ్గర జరుగుతున్న పనులలో ఈరోజు పనిచేస్తుండగా పైకప్పు కూలి ప్రమాదం సంభ వించడం విచారకరమని ఎనిమిది మంది గల్లంతైనట్టుగా ప్రకటనలు వస్తున్నా యని తక్షణమే ఆర్మీ ని దించి వీరి ప్రాణాలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వరదం పర్వతాలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఐదు సంవత్సరాల కింద కురిసిన భారీ వర్షాలకు సొరంగం దగ్గర పనులు పూర్తిగా బంద్ అయినాయని మిషిన్లు కూడా నీటిలో మునిగిపోయాయని అది తెలిసిన గాని రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా తిరిగి పనులను ప్రారంభించడం జరిగిందని ముందు జాగ్రత్తలు పాటించకుండా ఎక్కడెక్కడ లీకేజీలు ఉన్నాయో గుర్తించకుండా పనులు చేపట్టడం వల్లే ఈరోజు ఈ ప్రమాదాన్ని కారణమైందని అన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు మరియు జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కంపెనీ యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యం వహించడం వల్లే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వీటికి గుత్తేదారుగా ఉన్న జయప్రకాష్ నారాయణ కంపెనీ బాధ్యత వహించాలని ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా వ్యవహరించకుండా పూర్తిస్థాయి విచారణ చేయకుండా వదిలేస్తున్నారని దీనివల్ల ప్రమాదాలు మళ్లీ మళ్లీ జరుగుతున్నాయని విమర్శించారు ఇప్పుడు టన్నుల దగ్గర జరిగిన ప్రమాదంలో




పూర్తిస్థాయిలో ఉన్నత స్థాయి దర్యాప్తు చేయాలని ఎందుకు బాధ్యులైన జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కంపెనీ పై చర్యలు చేపట్టాలని అధికారుల నిర్లక్ష్యం ఉంటే వారి పైన కూడా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్మీని దించేనా యుద్ధ ప్రాతిపదికన తప్పిపోయిన ఎనిమిదిమందిని కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ ,దేస్య నాయక్, శ్రీ ఆంజనేయులు బి.శంకర్‌నాయక్ శివవర్మ ఈశ్వర్‌అశోక్, నరసింహశ్రీనివాస్, బాలస్వామి, తారసింగ్ తదితరులు పాల్గొన్నారు

# తాడూర్ మండలపరిధిలోని ప్రజలభూసమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేసిన తీన్మార్ మల్లన్న టీం**

**తాడూర్ పిబ్రవరి 22(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలా ఎమ్మార్వో కి నాగర్ కర్నూల్ జిల్లా తీన్మార్ మల్లన్న టీం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పరశురాం మాట్లాడుతూ తాడూర్ మండల పరిధిలోని గల భూ సమస్యలను ధరణి సమస్యలను డిఎస్ పెండింగ్ లో ఉన్న వాటిని ధరణి పుస్తకాల పంపిణీ లో జాప్యం లేకుండా సమగ్ర భూ సర్వే నిర్వహించి చిన్న చిన్న సమస్యలను కూడా సానుకూలంగా పరిష్కరించాలని అధికారులను తీన్మార్ మల్లన్న జిల్లా టీం అధ్యక్షులు పరశురాం కోరారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటీ సభ్యులు గోరెట్ల సతీష్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు పరశురాం, శివ, హుస్సేన్ ,వసీం సల్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీమహంకాళీ సహిత మాతమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి



**నంగునూర్ ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** సిద్దిపేటజిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ మహంకాళీసహితమాతమ్మ మొదటివార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన వంగ రాజేశ్వర్‌రెడ్డి ఈ సందర్భంగారెడ్డి సంఘం వారు వంగరాజేశ్వర్‌రెడ్డి గానీ ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి ఫోటో శాలువాతో సత్కరించారు . ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరినట్టు తెలిపారు ఘనంగా శ్రీమహంకాళి మాతమ్మ వార్షికోత్సవం నిర్వహించినరెడ్డి సంఘం వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యాదవులు మల్లన్న గుడికి మర్యాపూర్వకంగా ఆహ్వానించగా మల్లన్న స్వామిని దర్శించుకున్నారుఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏలా కృష్ణా, మాజీ సర్పంచ్ మల్యాల నర్సింలురెడ్డి సంఘం అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు రజనీకర్ రెడ్డి ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, రెడ్డిసంఘ సభ్యులు, గ్రామ యువనాయకులు చేర్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ గెలుపుకై ప్రచారజోరు



**పాపన్నపేట,ఫిబ్రవరి 22(జనంసాక్షి):**

పాపన్నపేట, మల్లంపేట, కందిపల్లి, మిన్పూర్ తదితర గ్రామాలలో భాజపా నాయకులు శనివారం పర్యటించి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భాజపా బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి కి మెదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాని ఓటర్లను కోరారు. ఈసందర్భంగా నాయకులు వడ్ల సంతోష్ చారీ,సుధాకర్,ఇమ్మానియేల్, భాగేష్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు నగదు సహాయం అందజేత



**మెదక్‌జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో వీపియల్ సీజన్-01 టోర్నమెంట్ నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్లో రన్నర్‌గా గెలుపొందిన విజేతలకు పోత్తంశెట్టిపల్లి మాజీ ఎంపీటీసీ సాయిని భాగ్యలక్ష్మి సిద్దిరాములు, బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు యాబన్నగారి రవితేజ రెడ్డి 10,000 రూపాయలు నగదు రన్నర్ టీం సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రన్నర్ టీం సభ్యులు యువకులు పాల్గొన్నారు.

## ఈనెల 23వ తేదీన కామన్ ఎంట్రన్స్ టెస్ట్



**మెదక్‌జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** జిల్లాలోని కొల్చారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఈనెల 23 (ఆదివారం) కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ సత్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 5 నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాలకు 680 మందికి పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు, పరీక్ష పాడ్, హాల్ టిక్కెట్, బ్లూ లేదా బ్లాక్ పెన్, ఆధార్ కార్డు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం. 9 గంటల వరకు సెంటర్‌కు హాజరు కావాలని కోరారు.

## కిష్టాపూర్‌లో ఉచిత పశువైద్యశిబిరం

**తూప్రాన్ ఫిబ్రవరి 22(జనంసాక్షి):** మండలంలోని కిష్టాపూర్ గ్రామం లో సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు సత్యసాయి సేవా సమితి సభ్యులు లక్ష్మి తెలిపారు పశువులకువివిధ గర్భకోశ వ్యాధులను గుర్తించి చికిత్స చేసినట్లు డాక్టర్లు కృష్ణకుమార్ లింగమూర్తి అమరావతిలు తెలిపారు 64ఆవులలో, నల్ల పశువుల లోగర్భకోశ వ్యాధులకు చికిత్స చేశామని. 95కి పైగా దూడలలో డివార్మింగ్ మందులు. ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్. తిరుపతి, సహాయ సంచాలకుడు , డాక్టర్.పున్నయ్య. డాక్టర్ శ్రీనివాస్ సత్య సాయిసేవా సమితి సభ్యులు,లక్ష్మి, పశువైద్యాధికారి, ,పశు వైద్య సిబ్బంది,కృష్ణ కుమార్, లింగమూర్తి అమరావతి.గోపాలమిత్రులు అశోక్‌రామస్వామి, శేఖర్, శ్రీనివాస్ ,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శివపార్వతుల కల్యాణోత్సవం



**నర్సాపూర్ ఫిబ్రవరి 22(జనంసాక్షి):** నర్సాపూర్ పట్టణంలోని శివాలయంలో శనివారం శివపార్వతుల కళ్యాణ ఉత్సవం ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు,ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు సత్యం గౌడ్, షేక్ హుస్సేన్, శ్రీనివాస్ రెడ్డి,తొంట వినయ్,సద్దు, రింగుల ప్రసాద్, ఆలయ పూజారి వీరప్ప గురూజీ తోపాటు భక్తులు,శివ స్వాములు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో రమాదేవి

**టేక్మాల్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** టేక్మాల్ మండల కేంద్రంలో టీచర్స్, గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను శనివారం మెదక్ ఆర్డీఓ రమాదేవి పరిశీలించారు. ఈనెల27న నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన వివరాలను తహశీల్దార్ తులసి రామ్,ఆస్ఐ సాయి శ్రీకాంత్‌ను అడిగి తెలుసుకున్నారు. గ్రాడ్యుయేషన్ ఓటర్స్ 431 టీచర్‌ఓట్స్ 225 మండలంలో ఉన్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన పలు అంశాలపై వారికీ సూచనలు చేశారు. వారితో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ నిమ్రా





**కోహెడ ఫిబ్రవరి 22:(జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిమ్రా తరన్నుమ్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మార్చి నెలలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు కోహెడ ఉన్నత పాఠశాల నుండి హాజరు కాబోతున్న విద్యార్థులకు ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్ కార్యక్రమంలో డాక్టర్ నిమ్రాత రన్నుం మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో హాజరు కావాలని ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా చూసుకోవాలని ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని తెలియజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని తెలియజేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ మహమూద్ మాట్లాడుతూ విద్యార్థులు డాక్టర్ సూచించిన సలహాలు పాటిస్తూ ఎలాంటి భయం లేకుండా ఎలాంటి ఒత్తిడికిలోను కాకుండా రాబోయే పరీక్షల్లో మంచి ఫలితాలు పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థినే గెలిపించండి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య**

**రాయికోడు ఫిబ్రవరి 22, (జనంసాక్షి):** ఈనెల 27న జరుగనున్న ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి కె మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య కోరారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో శనివారం మండల కేంద్రమైన రాయికోడ్ లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మాజీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, మాజీ చైర్మన్లు కేదార్నాథ్ పాటిల్, ఎం ఏసయ్యలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ రాయికోడు పోలింగ్ బూతులో మొత్తం 669 ఓట్లు ఉన్నాయన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క అభివృద్ధి కూడా మండలంలో జరగలేదన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాతనే చాలా మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఏది ఏమైనప్పటికీ పట్టభద్రులందరూ కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాదాన్యత ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్‌పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీరభద్రేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి,



మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్,యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షులు విదర్శన్ రెడ్డి, తాజా మాజీఅధ్యక్షులు ఏ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీలు జి విట్టల్, నల్లోల ఆగమయ్య, నాయకులు జ్ఞానేశ్వర్, సుల్తాన్, ఎండి రఫీక్, ఎం శివకుమార్, చరణ్ ,స్వామిదాస్, వీరేందర్ పాటిల్, శ్రీనివాస్, జివిట్టల్, వైమోహన్, కొల్లూరి రాజ కుమార్, ఉమార్‌ఖాన్, లక్ష్మణరావు బస్సు లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## పరిగంతంలో సంత ప్రారంభం



**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** మెదక్‌జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో శనివారం నూతనంగా కూరగాయల మార్కెట్ను బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్ ప్రారంభించారు. ముందుగా హనుమాన్ దేవాలయంలో కొబ్బరికాయ కొట్టి సంతను ప్రారంభించి కూరగాయలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్‌పార్టీ ముఖ్య నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్ మాట్లాడుతూ సంతను ప్రారంభించడం వల్ల తాజా కూరగాయలు లభిస్తాయన్నారు. అలాగే గ్రామస్తులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యం గారు సంతోష్ కుమార్, సాజిద్ ఖాన్, విట్టల్ గౌడ్,బూతిపురం శేఖర్‌గౌడ్,ఆదిలక్ష్మయ్య, రవీందర్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జోగినాధ ఆలయం వద్ద గిరిప్రదక్షణ

**జోగిపేట ఫిబ్రవరి22(జనంసాక్షి):** జోగిపేటలోని జోగినాధుని కి గిరి ప్రదక్షణ జరుగుతుందని దీనికి పట్టణ ప్రజలు సహకరించాలని జోగినాథ్ ఆలయకమిటీ అధ్యక్షులు డాకూరి శివ శంకర్ అన్నారు. శనివారం జోగినాతుని ఆలయం వద్ద ఆలయ రథోత్సవ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాకూరి శంకర్ మాట్లాడుతూప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది జాతర విజయవంతానికి పట్టణ ప్రజలందరూ సమిష్టికృషి చేయాలని పిలుపు నిచ్చారు. అలాగే ఆలయ కమిటీ తరఫున పలు తీర్మానాలు చేశారు. ప్రతి అమావాస్యకి ఆలయం వద్ద గిరి ప్రదక్షణ చేయాలని, అందుకు పట్టణ ప్రజలందరూ హాజరు కావాలని తీర్మానించారు. హనుమాన్ చౌరస్తాకు బదులు హనుమాన్ జంక్షన్‌గా పిలవాలని తీర్మానించారు. ఈ సంవత్సరం ప్రతి సోమవారం నాడు జోగినాతునికి శావా(పల్లకిసేవ) చేయాలని తీర్మానించారు. గిరి ప్రదక్షిణ అనంతరం యజ్ఞాలు హెూమాలు నిర్వహించాలని అన్నారు. గిరి ప్రదక్షిణలో సాంప్రదాయ దుస్తులు ధరించి హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ధాకూరి శివశంకర్, జోగిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పట్లూరి శివ శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు సురేందర్ గౌడ్, రామా గౌడ్, రంగ సురేష్, తుపాకుల సునీల్ సురోత్తం రెడ్డి, సత్య ప్రకాష్ శివకుమార్ భద్రప్ప, సిద్దేశ్వర్ గోశాల కమిటీ సభ్యులు, హిందూ వాహిని కమిటీ సభ్యులు ముదిరాజ్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# సంత్ సేవాలాల్ మహారాజ్ సేవలు మరువలేనివి

## చారకొండలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**చారకొండ, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 288వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పొల్యూషన్ కమిటీ సభ్యుడు బాలాజీ సింగ్, రాష్ట్ర విద్యశాఖ కమిటీ సభ్యుడు చాంకొండ వెంకటేష్, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల సతీమని జీబీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ గువ్వల అమల, అర్జున్ రెడ్డి, గిరిజన సంఘం నాయకులు సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్యదైవమైన సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను జరుపుకోవడం జరిగిందని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ భోగ భండార్, తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం సంత్ సేవాలాల్ మహారాజ్ సేవాలను కొనియాడారు. అంతకముందు నాయకులు మండల కేంద్రంలో ప్రధాన రహదారిగుండా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్‌రాం గౌడ్, జేసీబీ వెంకటయ్య గౌడ్, గిరిజన సంఘం నాయకులు ప్రశాంత్, శ్రీను, నూర్ పాల్‌నాయక్,సాయికుమార్, తిరుమలేష్ రాజు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తీర్ణత సాధించి ఉద్యోగాలు పొందాలి

**పాపన్నపేట,ఫిబ్రవరి 22(జనంసాక్షి):** విద్యార్థులు అత్యధిక మార్కుల శాతంతో ఉత్తీర్ణులు కావాలని, భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు పేర్కొన్నారు.కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థులు శనివారం ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు .విద్యార్థుల నృత్యాలతో సందడి నెలకొంది .ఈకార్యక్రమంలో లెక్చరర్లు సతీష్,శ్రీనివాస్,సంతోష్‌కుమార్,ప్రవీణ్‌కుమార్,రమేష్,సంధ్యరాణి,విజయ్‌కుమార్,విద్యార్థులు తదితరులు ఉన్నారు.



# కోళ్లకు బర్డ్‌ఫ్లూ ఉందంటున్న ప్రభుత్వ అధికారులు

## చికెన్ తింటేనే ఆరోగ్యం వెంకోబా కంపెనీ




**గద్వాల్ రూరల్ ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా వెంకోబా కంపెనీ ఏర్పాటు చేసి ఫ్రీ చికెన్ అవుట్ లైట్లో ఎగబడి ఇరగబడి మరీ తినేశారు.బర్డ్ ఫ్లూ లేదూ తొక్కా లేదు అంటూ జనం వందల సంఖ్యలో తరలి వచ్చి ఫ్రీగా పెట్టిన చికెన్ గుడ్లను ఎగబడి తినేశారు.చికెన్ పకోడీనీ నమిలి పిప్పి చేశారు.బర్డ్ ఫ్లూ ఉన్నా కూడా జనం పట్టించు కోకుండా తినడం విశేషం ఓ వైపు బర్డ్ ఫ్లూ ఉందని చెప్పుతుంటే ఇలాంటి టైంలో వ్యాపారులు ఏర్పాటు చేసిన ఉచిత చికెన్ అవుట్ లైట్ కు ఎలా పర్మీషన్ ఇచ్చారు వాళ్లు తీసుకొచ్చిన కోళ్లు మంచివా అనేది కూడా ఎవరికీ తెలియదు.గద్వాల్ పట్టణం నడిబొడ్డున ఈ వ్యవహారం నడుస్తుంటే ప్రభుత్వ అధికారులు,పోలీసులు కన్నెత్తి చూడక పోవటం విడ్డూరం అంటూ జనాలు చర్చించుకుంటున్నారు. కోళ్లు వందల సంఖ్యలో చనిపోతున్నాయి ఇలాంటి కార్యక్రమాలు సంబంధిత ఫుడ్ అధికారులతో ఉచిత పంపిణీ చేస్తే బాగుంటుంది ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను ప్రజలు వేడుకుంటున్నారు.

# పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

## ఉర్కొండ ఎంపీడీవో కృష్ణయ్య



**ఉర్కొండ ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** మండలంలోని బొమ్మరాసిపల్లి గ్రామాన్ని ఎంపీడీవో కృష్ణయ్య శనివారం రోజు సందర్శించడం జరిగింది, ఈసందర్భంగా సోషల్ ఆడిట్ టీంకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించి, గత సంవత్సరంలో చేపట్టిన ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ పనులను, రికార్థులను టీంకు అందించుటకు పంచాయతీ కార్యదర్శికి, ఫీల్డ్ అసిస్టెంట్‌కు సం బంధిత టిఏఈసీలకు సూచించడం జరిగింది. నర్సరీని సందర్శించి విత్తనాలు మొలకెత్తని బ్యాగుల్లో క్రొత్త విత్తనాలు నాటుటకు పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించడం జరిగింది.గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలించి అన్ని రికార్థులను అప్డేట్ చేసి చూపించుటకు ఆదేశించడం జరిగింది. అలాగే గ్రామంలో పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు రోడ్లు, డ్రైనేజీలు శుభ్రం చేయించుటకు ఆదేశించనైనది. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్( ఎంపీఓ),నర్సింహా,(ఏపీఓ), శ్రీనివాసులు (పంచాయతీకార్యదర్శి), కిషన్(ఈసి),రేణమ్మ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లయ్య పాల్గొన్నారు.

# ఘనంగా స్వయంపరిపాలన

**పాపన్నపేట,ఫిబ్రవరి22(జనంసాక్షి):** నార్సింగి పాఠశాలలో శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులు కలెక్టర్‌గా లాస్య,డీఈవోగా ఇషాంత్ శివ,ఎంఈవోగా లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయురాలిగా భవాని వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు .విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుశ్రీలత,ఉపాధ్యాయులు,కరుణ,జ్యోతి,వినీత అభినందించారు.



# దొంగకు రిమాండ్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):** అర్ధరాత్రిమూసి ఉన్న ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న పాత నిందితుడు బైరం కొండ శ్రీను అలియాస్ శ్రీనివాసను శనివారం రిమాండ్ చేశారు.వివరాలను సి ఐ.శివశంకర్ వెల్లడిస్తూ నిందితుడు కూలి పని చేస్తుండేవాడని సిలర్ కోటె గ్రామం, సెడం తాలూకా, కలబుర్గి కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించి అక్కడవెల్లి విచారించి నిందితుని పట్టుకొన్నాయని తెలిపారు.అతను ఇంతకుముందు కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసులో రిమాండ్ చేయడం జరిగిందని అతను మళ్లీ దామరగిద్దలోని ఉల్లిగుండం గ్రామంలో దొంగతనానికి పాల్పడదని, అతడుపాత నేరస్తుడుగా గుర్తించి అతని



వద్ద నుండి మ్యాట్నీలు, గోల్డ్ చెవికమ్మలు మొత్తం 5.9 గ్రామాల బంగారాన్ని, 60 వేల రూపాయలు రికవరీ చేసి నిందితుని రిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు. కేసులో నిందితుని పట్టుకోవడంలో బాగా పనిచేసిన ఎస్ఐరాజు, క్రైమ్‌టీంరాము, ఆంజనేయులు, లింగమూర్తిలను సిఐ అభినందించారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**చిలప్,చేడ్ ఫిబ్రవరి(జనంసాక్షి):** మండలంలోని ఫైజాబాద్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను నిర్వహించుకుని తోటివిద్యార్థులకు ఉపాధ్యాయులుగా వివిధ సబ్జెక్టులలో పాటాలు బోధిస్తూ బాధ్యతలు నిర్వహించారు ప్రధానోపాధ్యాయులుగా సిహెచ్ శివకుమార్, ఉపాధ్యాయులుగా ఎంనిహారిక, తనయశ్రీ, రమ్యశ్రీ, కార్తీక్, పూజ, సాత్విక, దుర్గప్రసాద్,మనోజ్ఞ,చైతన్య,వంజర కార్తీక్,డిఈవో గా అఖిల్,ఎంఈవోగా నవదీప్, ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు ఉషశ్రీ, రజిత, నారాయణ, శ్రీలత, ఆనంద్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# మార్కెట్ యార్డ్‌కు శంకుస్థాపన





**రేవల్లి ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** ఏదుల ఉమ్మడి మండలాలకు వ్యవసాయ మార్కెట్ గోదాంను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ మండలంలో చుట్టూ గ్రామాల ప్రజల అభిప్రాయం మేరకు మండలానికి వ్యవసాయ మార్కెట్ గోదాం మంజూరు చేసామని, మండల అభివృద్ధిని కొందరు అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజలు మోసపోదన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గోపాల్పేట్ మండల ఇన్చార్జ్ సత్య శీలారెడ్డి, రేవల్లి మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు ఆయా గ్రామాల అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.గోపాల్పేట్ మండల కేంద్రంలో తుమ్మల వాహనాన్ని అడ్డుకోబోయిన చిన్నారెడ్డి వర్గీయులు గోపాల్ పేట మండలంలోని ఉమ్మడి రేవల్లి, ఏదుల మండలాలకు అనువైన ప్రదేశంలో వ్యవసాయ మార్కెట్ గోదాం నిర్మించాలని గోపాల్పేట్ బస్టాండ్ ఆవరణలో తుమ్మల నాగేశ్వరరావు వాహనాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి వర్గీయులు అడ్డుకోబోయారు. వారికీ మద్దతుగా రోడ్డుపై నిలబడి చిన్నారెడ్డి మద్దతు తెలియజేశారు.

# పలు కుటుంబాలు ఆర్థిక సహాయం అందజేత

**చిన్న శంకరంపేట్ ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** ఇటీవల వార్తల్లో వచ్చిన కుటుంబాన్ని ఆదుకోండి అని వచ్చిన వార్తలకు స్పందించి మండల కేంద్రానికి చెందిన ఇటీవల అమెరికా నుండి వచ్చిన కన్జర్ల చంద్రశేఖర్ బాధిత కుటుంబమైన మద్దేర్ల సురేష్ కుటుంబానికి నిత్యవసర సరుకులు ఆర్థికంగా సహాయం అందజేశారు,వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు, మరియు ఇదే గ్రామానికి చెందిన డాక్టర్ తారకశ్రీధర్ వీరి కుటుంబానికి వీరికి ఆరోగ్యపరంగా కావలసిన మెడిసిన్స్ అందిస్తానని హామీ ఇచ్చారు. ఇదే గ్రామానికి చెందిన డోలి జ్యోతి మరణించడంతో డాక్టర్ తారకశ్రీధర్ 5000 ఆర్థిక సహాయం స్నేహితులైన కంచర్ల చంద్రశేఖర్ చేతుల మీదుగా అందజేశారు.



# ఆహ్వాన పత్రిక అందజేత

**చిన్న శంకరంపేట ఫిబ్రవరి22(జనంసాక్షి):** మండలంలోని రుద్రారం గ్రామంలో శ్రీ కామేశ్వరి దేవి సమేత సంగమేశ్వర స్వామి 76వ బ్రహ్మోత్సవములు జాతర తేదీ 26/02/ 25 నుండి,02/02/2025 వరకు ఐదు రోజులపాటు జాతర కార్యక్రమం జరుపబడును ఈరోజు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్,,వడ్ల సిద్ధిరాములు,ఆకుల నవీన్, బందెల రవి.నల్ల శ్రీనివాస్. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## దోమడుగులో మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



**జిన్నారం ఫిబ్రవరి 22(జనంసాక్షి):** గుమ్మడిదల మండలం దోమడు గ్రామానికి చెందిన అంబయ్య ఈనెల 10 న ఉదయం 10 గంటలకు బయటకు వెళ్లి రాత్రి అయ్యేంతవరకు ఇంటికి తిరిగి రాలేదని అమ్మయ్య వదిన వినోద గుమ్మడిదల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## చీలపల్లిలో ఘనంగా పూర్వ బాల్య సంరక్షణ దినోత్సవం



**మునిపల్లి,ఫిబ్రవరి 22(జనం సాక్షి):** మునిపల్లి మండలం చీలపల్లిలో శనివారం నాడు ఐసీడిఎస్ ఆధ్వర్యంలో పూర్వ బాల్య సంరక్షణ దినోత్సవం ఘనంగా జరిగింది.గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలు అక్కట్టుకున్నాయి.కార్నర్ అస్సెస్మెంట్,కార్డ్స్,ఆటలు,మెటీరియల్ తయారు చేసుకోవడం వాటి ఉపయోగా లను తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.పిల్లలు వారి తల్లిదండ్రులు అటపాటల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురా లు నాగమణి,ఐసీడీఎస్ సూపర్ వైజర్ శైలజా,అంగన్వాడీ టీచర్స్ కవిత,సుజాత,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండలంలో బిజెపి జోరుగా ప్రచారం

**శివ్వంపేట ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి బిజెపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిగా సి. అంజిరెడ్డి, అలాగే మల్క కొమరయ్య లకు మద్దతుగా మండల పరిధిలోని చెన్నాపూర్, పెద్ద గోట్టిముక్ల గ్రామాలలో బీజేపీ మండల బిజెపి అధ్యక్షులు పెద్దపులి రవి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోండల్ రావు, జిల్లా ఎసి సెల్ అధ్యక్షుడు భిక్షపతి, సీనియర్ నాయకులు నారాయణ వినోద్, శివ్వంపేట బిజెవైయం అధ్యక్షులు బల్కంపేట భాస్కర్, శేఖర్, బాల మల్లేశ మాదిరెబోయిన మల్లేష, శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పడకేసిన పారిశుధ్యం

**దోమల బెడద, జ్వరం బారిన జనం**



**పాపన్నపేట, ఫిబ్రవరి 22(జనంసాక్షి):** జనం జ్వరాల బారిన పడుతున్నారు.పాపన్నపేటలో మురికి కాల్వలు నిండిపోయాయి.పారిశుధ్యం పడకేసింది.ఆరు,ఏడు,పలు వార్డులతోపాటు హనుమాన్ ఆలయం ముందు ఉన్నా మురుగు కాల్వ,గ్రామంలో కాల్వలు పరిశుభ్రత చెయ్యాలిసిన అవసరం ఉంది. దోమల సంఖ్య విపరీతంగా పెరిగింది.అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయమై పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యదర్శి నాయిమ్ ను వివరణ కోరగా..పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేయిస్తామని తెలిపారు

## అహ్మద్‌నగర్ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**నర్సాపూర్ ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** స్వాతంత్ర్య సమరయోధులు భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రివర్యులు భారతరత్న మౌలానాఅబుల్ కలాంఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యాదినోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం నర్సాపూర్ మండల పరిధిలోని అహ్మద్ నగర్ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఇందులో భాగంగా విద్యార్థులే స్వయంగా ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్ గణేష్ సయ్యద్ పాషా ముకుందరావు శ్రీ హర్ష రెడ్డి రమ్య అరుణాదేవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా స్వయంపాలన దినోత్సవం

సదాశివపేటఫిబ్రవరి22(జనంసాక్షి): మండలంలోని నిజాంపూర్(కే) పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు ఉదయం తామే ఉపాధ్యాయులమన్న భావనతో చక్కగా అలంకరించుకొని ప్రార్థన సమయం కంటే ముందుగానే పాఠశాలకు చేరుకొని వారికి కేటాయించిన గదిలో కూర్చున్నారు. ప్రార్థన అనంతరం ఉపాధ్యాయులైన విద్యార్థులకు కేటాయించిన గదిలోకి వెళ్లి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులైన విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంత కష్టమో తెలిసిందన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ ప్రతిరోజు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని ఉపాధ్యాయులకు, తల్లిద




ండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఉపాధ్యాయులైన వారిలో జిల్లా విద్యాధికారిగా సంజయ్, మండల విద్యాధికారి గా ప్రేమ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు గా నిహారిక,ఉపాధ్యాయులుగా మమత, శ్రీవిద్య సాత్విక,మనూష ,ఘనసింధు, సిల్వన, ప్రణతి, సాయి సహస్ర తమ విధులు చక్కగా నిర్వ



హించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఉపాధ్యాయినిలు నవనీత, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహానికి పూస్తే మెట్టెలు అందించిన రాజిరెడ్డి నాగిరెడ్డి బ్రదర్స్



**జిన్నారం ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామానికి చెందిన జంగా అనిత కృష్ణ యాదవ్ కుమార్తె లావణ్య వివాహానికి పూస్తే మెట్టలు అందించిన నర్సంపల్లి రాజిరెడ్డి,నాగి రెడ్డి బ్రదర్స్ తన వంతుగా పుస్తె మెట్టల అందజేయడం జరిగింది.గ్రామంలో పేదవారికి పెళ్లిళ్లకు పుస్తెమెట్టలు ఆపదలో ఉన్న ప్రజలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. సమాజంలో బడుగు బలహీన వర్గాలను సామాజికంగా ఆర్థికంగా ఆదుకొని తన వంతుగా పేదలకు ఖర్చు పెడుతూన్నారు రాజిరెడ్డి బ్రదర్స్. పెళ్లిళ్లకు పూస్తే మెట్టలు, ఆర్థిక సహాయం అందించడం సామాజిక కార్యక్రమాలు చేయడం వల్ల ఎంతో సంతోషంగా ఉందిని వారు అన్నారు. కార్యక్రమంలో జంగాకృష్ణ, పెళ్లికూతురు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

**చిలప్ చేడ్,ఫిబ్రవరి(జనంసాక్షి):** మండలంలోని ఫైజాబాద్ బండపోతుగల్ గ్రామంలో కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ భారతీయ జనతాపార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి, అలాగే టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లకి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని పట్టభద్రుల ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది. బీజేపీ నాయకులు,దశరథ్,సత్యం,శ్రీనివాస్,రవీందర్,సత్యనారాయణ,మరియు నగేష్.పాల్గొన్నారు.





# అంజిరెడ్డి వ్యవహారంపై క్యాడర్ నారాజ్..!!

మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్ –కరీంనగర్ ఉమ్మడి జిల్లాలు. 15 కొత్త జిల్లాల పరిధిలో జరగబోతున్న పట్టభద్రుల ఎన్నికలు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిని కల్గిస్తున్నాయి. మొత్తం 3,55,159 మంది గ్రాడుయేట్స్ పిబ్రవరి 27న జరిగే ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీని ఎన్నుకోనున్నారు. ఇందులో 2,26,765 మంది పురుష ఓటర్లు, 1,28,392 మంది స్త్రీలు, ఇద్దరు ఇతరులు ఓటర్లుగా ఉన్నారు. మూడున్నర లక్షలకుపైగా పట్టభద్రుల ఓటర్లు ఉండటంతో ఎమ్మెల్సీ ఫలితాలు భవిష్యత్తు రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. దీంతో అధికార కాంగ్రెస్, ప్రధాన పోటిదారుగా బిజెపీ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ప్రధాన ప్రతిపక్షం బీఅర్ఎస్ అనూహ్యంగా ఎమ్మెల్సీ పోటీకి దూరంగా ఉంది. ఎన్నికలు జరుగుతున్న నియోజకవర్గంలోని మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ 2024 పార్లమెంట్ స్థానల్లో బిజెపీ విజయం సాధించడంతో పాటు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలో ఎవరూ ఊహించని విధంగా ఏడుమంది శాసనసభ్యులు కమలం పార్టీ నుంచి గెలుపొందారు. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ గెలిచి పట్టు నిలుపుకోవాలని బీజేపీ లక్ష్యంగా ఉంది. ఎంతోమంది టికెట్ కోసం పోటీపడినా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు నియోజకవర్గం రామచంద్రపురం ప్రాంతానికి చెందిన పారిశ్రామికవేత్త చిన్నమైల్ అంజిరెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేసింది.



### ప్రత్యక్ష రాజకీయాల్లో నామమాత్రమే..!

ఎమ్మెల్సీ నియోజకవర్గపరిధిలో ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉండటంతో పట్టభద్రుల ఎన్నికల్లో సులువుగా బయటపడొచ్చని బీజేపీ అంచనా. అభ్యర్థిగా అంజిరెడ్డిని ప్రకటించిన తర్వాత జరుగుతున్న పరిణామలు పార్టీకి చిక్కుల్లో పడవేస్తున్నట్టు తెలుస్తోంది. తీవ్రపోటీ మధ్య టికెట్ సంపాదించిన అంజిరెడ్డి వ్యవహర శైలి బిజెపీ పార్టీకి మైనస్‌గా మారుతోందనే ప్రచారం ఊపందుకుంది. పటాన్‌చెరు ప్రాంతంలో పారిశ్రామికవేత్త అంజిరెడ్డి గురించి ఉమ్మడి మెదక్‌లో పలు ప్రాంతాల్లో కెమికల్ పరిశ్రమలు ఉండటంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మాత్రమే తెలుసు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో మాత్రం ఆయన గురించి ఎవరికీ తెలియదు. అంజిరెడ్డి భార్య గోదావరి ప్రసుత్తం సంగారెడ్డి బిజెపీ పార్టీ అధ్యక్షురాలుగా ఉన్నారు. పటాన్‌చెరువు ప్రాంతంలో ఎస్ఆర్ ట్రస్టు పేరుతో స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ.. రాజకీయాల్లో చాలారోజులుగా ఉన్నప్పటికీ వివిధ పార్టీలు మారిన అంజిరెడ్డి మాత్రం ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచింది లేదు. ఆయన భార్య గోదావరి అంజిరెడ్డి కూడా ప్రత్యక్ష బరిలో పోటీచేసి ఓడిపోయారు. ఆయన వ్యవహారశైలి రాజకీయ నేతగా కాకుండా ఫక్తు పారిశ్రామికవేత్తలా ఉండటమే ఈ స్థితికి కారణమని సన్నిహితులే చెబుతుండటం గమనార్హం.

### సమన్వయం లోపం

పార్టీ అభ్యర్థిగా అంజిరెడ్డి కిందిస్థాయి బిజెపీ కార్యకర్తలతో సమన్వయంలో పూర్తిగా విఫలమవుతున్నారని ఆరోపణలొస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పట్టభద్రులతో సంబంధాలుండే బిజెపీ క్యాడర్‌ను అస్సలు పట్టించుకోవడం లేదని ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. కార్పొరేట్ స్టైల్ ప్రచారం, ప్రత్యేక టీములతో ఈవెంట్ మాదిరి వెళ్తున్నారని క్యాడర్ కస్సుబుస్సుమంటున్నారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జెండాను ఊరూరా తీసుకెళ్లామని, అందుకే బీజేపీకి ఎక్కువగా సీట్లు వచ్చాయని నాయకులు గుర్తుచేస్తున్నారు. ప్రతి ఓటూ కీలకమయ్యే ఈ ఎన్నికల్లో నిరుద్యోగులు, పట్టభద్రుల విషయంలో అవగాహన ఉన్న నాయకత్వాన్ని పరిగణలోకి తీసుకోవడం లేదని పలువురు బహిరంగంగా చెబుతున్నారు. స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, కేంద్రమంత్రులు వచ్చినప్పుడు మినహా మిగతా ఏ సందర్భంలోనూ పార్టీ క్యాడర్‌కు సమాచారం అందడం లేదని అంజిరెడ్డిపై ఆరోపిస్తున్నారు. పార్టీకోసం కష్టపడేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ పట్టించుకునే నాథుడు లేక ప్రచారానికి దూరంగా ఉంటున్నామని పలువురు చెబుతున్నారు. ఖర్చుచేయడమే కాదు.. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అవసరమైన ప్రణాళికలు, వ్యవహారాలు చేయడం లేదని కిందిస్థాయి నాయకులు పెదవి విరుస్తున్నారు. పట్టభద్రులకు కూడా సరైన సమాధానాలు రాకపోవడం వల్ల తామే నచ్చచెబుతున్నామని అంటున్నారు.

### బీజేపీ అభ్యర్థికి రెబెల్ దడ

మరోవైపు ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన తెలంగాణ ప్రాంత ఏబీవీపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ మార్పడగ చెన్నకృష్ణరెడ్డి కూడా స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉండటం అంజిరెడ్డికి పెద్ద తలనొప్పిగా మారింది. సొంత జిల్లా వ్యక్తి కావడంతో, బీజేపీ అనుబంధ విద్యార్థి విభాగం రాష్ట్ర స్థాయి నాయకుడు, ఓయూలో ప్రొఫెసర్‌గా రిటైర్డ్ అయిన చెన్నకృష్ణారెడ్డికి అన్నిజిల్లాల్లో మంచి పరిచయాలు ఉండటం విశేషం.

దీంతో అంజిరెడ్డి విధానాలు నచ్చనివారు చెన్నకృష్ణా రెడ్డికి మద్దతుగా చాప కింద నీరులా పనిచేస్తున్నారు. ప్రచారంలోనూ బీజేపీ శ్రేణులు అతనితో కలిసి పనిచేస్తున్నాయి. మరికొందరు స్వతంత్రులు బీజేపీ నాయకులతో టచ్‌లోకి వెళ్తున్నారు. అసంతృప్తులను ప్రసన్నం చేసుకునే పనిలోపడ్డారు. బీజేపీ గెలుపు అవకాశాలను అంజిరెడ్డి వైఖరి దెబ్బతీస్తోందని కొందరు నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికార కాంగ్రెస్‌పై వ్యతిరేకత, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ బరిలో లేకపోవడం.. వెరసి తప్పని పరిస్థితుల్లో బీజేపీకే పట్టంగడతారని అతివిశ్వాసంతో వెళ్తే ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఇకనైనా అంజిరెడ్డి తన వైఖరి, వ్యవహారశైలి మార్చుకొని కార్యకర్తలు కలుపుకొని వెళ్తేనే అనుకున్న ఫలితాలొస్తాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీ అధిష్టానం కూడా ఆ దిశగా నష్టనివారణ చర్యలు తీసుకోవాలని బీజేపీ శ్రేణులు కోరుతున్నాయి.

# సంఘాలు పనిచేయకనే టీచర్లు సతమతం

- ఉపాధ్యాయులను ఏండ్ల తరబడి ఇబ్బందులు వెంటాడుతూనే ఉన్నాయ్..
- బీసీ బిడ్డగా నన్ను ఆదరించండి.. పనిచేయడంలో ముందుంటా
- బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య



**సిద్దిపేటబ్యూరో, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్ల ప్రచారంలో భాగంగా బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య బిజెపి సిద్దిపేట జిల్లా శాఖ నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బ్యెరి శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా సంఘం బాధ్యులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్క కొమరయ్య మాట్లాడుతూ.. బిజెపి అభ్యర్థిగా ఒక బీసీ బిడ్డగా ఈసారి ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే ఖచ్చితంగా టీచర్ల సమస్యల పరిష్కారానికి ముందుంటానని హామీనిచ్చారు. గతంలో గెలిచిన ఎమ్మెల్సీలు ఎవరు కూడా టీచర్ల సమస్యలు పట్టించుకోకుండా ప్రభుత్వానికి తొత్తులుగా మారారని మల్క కొమరయ్య ఆరోపించారు. డబ్బులు పెట్టి సీట్లు కొనుక్కునే అభ్యర్థులు కూడా నన్ను విమర్శిస్తారా? గత 40 ఏళ్లుగా విద్యావ్యవస్థలో నేనున్నా. టీచర్ల సమస్యలు అన్నీ తెలుసు. మీలాగా గెలిచిన తర్వాత సొంత ప్రయోజనాల కోసం టీచర్ల సమస్యలను గాలికి వదిలేయను. గెలిచిన తర్వాత కచ్చితంగా టీచర్లకు అందుబాటులో ఉండి ప్రతి ఒక్క సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తానని చెప్పారు. గొప్ప గొప్ప టీచర్ల సంఘాలు మావే అని చెప్పుకునేవారు టీచర్ల సమస్యలను పరిష్కరించి ఉంటే ఇంకా సమస్యలు ఎందుకున్నాయని ప్రశ్నించారు. ఇప్పటికీ టీచర్లు సమస్యలతో పోరాడుతూనే, ఇన్ని సమస్యల మధ్యల పిల్లలకు పాఠాలు ఎలా చెప్తారని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు ఇవన్నీ గ్రహించి నన్ను గెలిపిస్తే గతంలో మాదిరిగా కాకుండా కచ్చితంగా సమస్యలు పరిష్కారానికి మీ వెంటే ఉంటానని మీకు హామీ ఇస్తున్నారని తెలిపారు.



### మంచి మనసున్న వ్యక్తి మల్క కొమరయ్య

**సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బ్యెరి శంకర్ ముదిరాజ్**

ఒక బీసీ బిడ్డగా నాకు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినందుకు కేంద్ర రాష్ట్ర బిజెపి అధినాయకత్వాలకు కృతజ్ఞతలు. ప్రస్తుతం బీసీవాదం నడుస్తున్న నేపథ్యంలో ఒక మృదుస్వభావి మంచి మనసున్న వ్యక్తి మన మల్క కొమరన్న. ఎమ్మెల్సీ అభ్యర్థిగా పార్టీ అవకాశం ఇవ్వడం చాలా గొప్ప విషయన్న. కచ్చితంగా బీసీ ఉపాధ్యాయులందరూ మల్క కొమరయ్యకు మద్దతు చేస్తారని ఆశిస్తున్నాం. బీసీలే కాకుండా సంఘాలు కులాలకు అతీతంగా బిజెపి అభ్యర్థికి మద్దతు ఇస్తారని కోరుతున్నాం. ఎందుకంటే గతంలో టీచర్ల సమస్యలకు బిజెపి ముందుండి కొట్లాడిరదని, అందుకే టీచర్లు అందరూ ఈసారి బిజెపి అభ్యర్థులను ఆశీర్వదిస్తారని బ్యెరి శంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

### కొమరయ్యకు విహెచ్‌పీ మద్దతు



బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి మల్క కొమరయ్యకు రోజురోజుకూ మద్దతు పెరుగుతోంది. తాజాగా విశ్వహిందూ పరిషత్ తమ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా విహెచ్ పి అధికార ప్రతినిధి రావినూతల శశిధర్ మాట్లాడుతూ.. జాతీయ భావాలున్న వ్యక్తి కాబట్టే మల్క కొమరయ్యకు మద్దతు తెలిపామన్నారు. బుజ్జగింపు, విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ఈసారి ఉపాధ్యాయులు జాతీయ భావాలు కలిగిన జాతీయ పార్టీ అభ్యర్థిగా మల్క కొమరయ్యకి తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కొమరయ్య గెలుపు తెలంగాణలో కొత్త చరిత్ర సృష్టించాలని, ఈ గెలుపు రానున్న తెలంగాణ రాజకీయాల్లో ఒక గొప్ప మార్పును తీసుకువస్తుందని అన్నారు.